సిగరెట్లపై జీఎస్టీ 40 శాతానికి పెంపు!
మొసలితో కర్ణాటక రైతుల ఆందోళన
చైనాలో కొవిడ్ తరహా కొత్త వైరస్
కాంగ్రెస్‌కు కోనేరు కోనప్ప గుడ్‌బై
యూపీఐతో పీఎఫ్ సొమ్ము విత్‌డ్రా
.......లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక
# నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శనివారం SATURDAY 22.2.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 258 ‖ వెల (Price) రూ.6.50 | నవమి
శనివారం, సూర్యోదయం: 6-38, సూర్యాస్తమయం: 6-21. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: నవమి పగలు 1-20 వరకు. నక్షత్రం: జ్యేష్ఠ సాయంత్రం 5-41 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 9-33 నుంచి ఉదయం 11-01 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-38 నుంచి ఉదయం 8-12 వరకు. అమృతకాలం: ఉదయం 8-14 నుంచి ఉదయం 9-57 వరకు.
PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

## అడుగంటిన సాగరం.. తేలిన సుంకిశాల సొరంగం
# నీళ్లొదిలింది ఎవరికోసం..?

స్వామి కార్యం.. స్వకార్యం.. రేవంత్ సర్కార్ మొద్దునిద్ర

నీటిమట్టం తగ్గకుంటే 'మేఘా'పై భారీగా పునరుద్ధరణ వ్యయం

- మేఘా ఇన్‌ఫ్రాకు కలిసొచ్చిన ఏపీ జల చౌర్యం
- రెండున్నర నెలల్లోనే సాగర్‌లో 130 టీఎంసీలు ఖాళీ
- గతంలో ఎన్నడూ లేనంతగా అడుగంటిన జలాశయం
- యాసంగి సాగునీరు, 4 నెలల తాగునీటికి నిల్వలేవి?
- 540 అడుగులకు తగ్గిన తర్వాతే హైడ్రామా షురూ › 2
- సొరంగం తేలడంతో పునరుద్ధరణ పనులు మొదలు



### అయ్యో.. అడుగంటిన సాగరం
ఈ ఫొటో చూశారా?! ఎండకాలం మొదలవకముందే అడుగంటిన నాగార్జునసాగర్ ప్రస్తుత దుస్థితి ఇది. నిరుడు భారీ వర్షాలు పడి నిండుకుండలా మారినా చివరికి సముద్రంలో 850 టీఎంసీలకు పైగా కలిశాయి. ఇప్పుడు నీటిమట్టం 535.60 అడుగులకు పడిపోయింది. గత రికార్డులను పరిశీలిస్తే సాగర్‌లో మే నెలలో తప్ప ఇంత తక్కువ మట్టానికి పడిపోయిన దాఖలాల్లేవు. సాగర్ ఎడమ కాలువ, ఏఎమ్మార్ ప్రాజెక్టు కింద ఏకంగా 9 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు కావాలి. హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు ఆగస్టు వరకు తాగునీరు అందాలి. సాగర్‌లో 510 అడుగుల కంటే పైన ఉన్న నీటి నిల్వ కేవలం 48 టీఎంసీలే. మరి తెలంగాణ తాగు, సాగునీటి అవసరాలు ఎలా తీరుతాయి?



### అదిగో.. నీటముంచిన నిర్లక్ష్యం
ఇది సాగర్ ఫోర్‌షోర్‌లో నిర్మించిన సుంకిశాల మంచినీటి పథకం పంప్‌హౌస్. నిరుడు ఆగస్టు 1న ప్రభుత్వ పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టు సంస్థ మేఘా నిర్లక్ష్యం కారణంగా ఇక్కడే మధ్య సొరంగానికి అడ్డుగా కట్టిన రిటెయినింగ్ వాల్ కుప్పకూలి పంప్‌హౌస్ మునిగింది. 540 అడుగుల నీటిమట్టం స్థాయిలో ఉన్న మధ్య సొరంగం ద్వారా జలాలు ఇందులోకి వస్తుండటంతో సుంకిశాల పనులు నిలిచిపోయాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పునరుద్ధరణ కోసం నిపుణులతో మేఘా సంప్రదింపులు చేసింది. కానీ అందుకు కోట్లాది రూపాయలు ఖర్చవుతుందని తెలిసింది. రెండు నెలల్లో పునరుద్ధరిస్తామని ప్రకటించినా నీటిమట్టం ఎక్కువ ఉండటంతో పనులు మొదలుపెట్టలేదు.



### ఇదిగో.. తేలిన సొరంగం
సాగర్‌కు నిరుడు భారీ వరదలు వచ్చినందున ఏప్రిల్-మే వరకు సుంకిశాల సొరంగాలు పైకి తేలే అవకాశాలు లేవని నిపుణులు అంచనా వేశారు. కానీ ఏపీ తన కోటాతో పాటు తెలంగాణ కోటాను కూడా తన్నుకుపోవడంతో సాగర్ చరిత్రలో ఎన్నడూలేని విధంగా ఫిబ్రవరి రెండో వారంలోనే నీటిమట్టం 540 అడుగుల కిందికి పడిపోయింది. దీంతో 540 అడుగుల స్థాయిలో ఉన్న సుంకిశాల సొరంగం ద్వారా జలాలు పంప్‌హౌస్‌లోకి రావడం నిలిచిపోయాయి. ఫలితంగా ఇప్పుడు ఎగువ సొరంగం పైకి తేలి కనిపిస్తున్నది. సుంకిశాల ఘటన తర్వాత అటువైపు చూడని అధికారులు 540 అడుగుల కంటే తక్కువ నీటిమట్టానికి చేరుకున్న గత మంగళవారమే ఇక్కడికి వచ్చి పరిశీలించి పునరుద్ధరణ మొదలుపెట్టారు.

# నీళ్లు లేవు.. పంటలు వేయొద్దు

- ఫిబ్రవరి నెలలోనే పంటలు ఎండుతున్నయ్
- అదనంగా వరిపంట సాగును మానుకోండి
- అప్పులు తెచ్చి రైతులు పెట్టుబడులు పెట్టొద్దు
- రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

**యాసంగి మధ్యలోనే చేతులెత్తేసిన సర్కారు**



హైదరాబాద్, ఫిబ్రవరి21(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో వరి పంట పొట్ట దశలో ఉన్నది.. మక్కజొన్న పంటచేలలో గింజ పాలుపోసుకుంటున్నది.. రాష్ట్రవ్యాప్తంగా 50.65 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తున్నారు.. కొన్ని జిల్లాల్లో పైరు ఎదుగుతున్నది.. ఈ దశలో సీజన్ మధ్యలోనే పంటలసాగుపై రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసింది. వరిసాగు చేయవద్దని ప్రకటించింది. ఈ విషయాన్ని ఏకంగా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి శుక్రవారం ఆకస్మికంగా విలేకరుల ముందుకొచ్చి చెప్పడంపై రైతుల్లో ఆందోళన మొదలైంది. సాధారణంగా మార్చి తర్వాతే ఎండలు ముదురుతాయని, ఈ ఏడాది ఆ పరిస్థితికి భిన్నంగా ఫిబ్రవరిలోనే ఎండలు మండిపోతున్నాయని ఈ సందర్భంగా కోదండరెడ్డి చెప్పుకొచ్చారు. ఎండ దెబ్బతో భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయని, నీళ్లుంటేనే పంటలు › 3వ పేజీలో



**సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతన్న**
ఎస్సారెస్పీ ఆయకట్టుకు గోదావరి నీటిని అందించి వరి పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డెక్కారు. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రంలోని సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై శుక్రవారం రెండు గంటల పాటు రాస్తారోకో చేశారు.

• అన్నదాత ధర్మాగ్రహం




నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం నుంచి వచ్చి శుక్రవారం గాంధీభవన్ మెట్లపై కూర్చొని నిరసన తెలుపుతున్న రైతు తోట యాదగిరి

## రుణమాఫీ చేసే దాకా ఇక్కణ్నుంచి పోను

- గాంధీభవన్ మెట్లపై రైతు యాదగిరి నిరసన
- రుణమాఫీ చేయాలని, బోనస్ ఇవ్వాలని డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 21(నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ హామీని నమ్మి ఆ పార్టీకి ఓటేశానని, కానీ ఇప్పటి వరకు తనకు రుణమాఫీ కాలేదని ఓ రైతు శుక్రవారం గాంధీభవన్ మెట్ల మీద నిరసన తెలిపాడు. తనను జైల్లో వేసినా సరే భయపడనని, అందుకు తాను సిద్ధమేనని, రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఇక్కడి నుంచి పోనని భీష్మించుకొని కూర్చున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం › 6వ పేజీలో

# పాలమూరును ఎడారి చేసింది మీరే!

- పోతిరెడ్డిపాడుకు హారతులిచ్చిన చరిత్ర కాంగ్రెస్‌దే
- రాష్ట్రంలో ఒక్క ఎకరానికీ నీళ్లివ్వని సీఎం రేవంత్
- సొంత జిల్లా రైతాంగానికీ తీరని ద్రోహం
- ఏ చర్చకైనా రెడీ.. ప్లేసూ..టైమూ నువ్వే చెప్పు
- ముఖ్యమంత్రిపై హరీశ్‌రావు మండిపాటు › 6



'రేవంత్‌రెడ్డీ నీకు నీటి విలువ తెల్వదు.. నోటి విలువ తెల్వదు. తెలిసిందల్లా నోట్ల విలువ మాత్రమే'
- హరీశ్‌రావు



## కట్నం అడగకున్నా 498ఏ వర్తింపు

- 'క్రూరత్వం' కింద నేర నిర్ధారణకు కట్నమే అడగాల్సిన అవసరం లేదు
- ఏ హాని తలపెట్టినా సెక్షన్ వర్తింపు
- సుప్రీంకోర్టు స్పష్టీకరణ › 7



సీఎం రేవంత్‌రెడ్డి ఎదుట తన మనోగతాన్ని వివరిస్తున్న ఎంబీబీఎస్ విద్యార్థిని సత్యజ్యోతి

## కొత్త మెడికల్ కాలేజీతో డాక్టర్ కల నెరవేరింది

- గురుకులంలో చదివి కొత్త మెడికల్ కాలేజీలో చేరిన
- మా తండా నుంచి నేనే మొదటి ఎంబీబీఎస్ డాక్టర్‌ను
- సీఎం రేవంత్‌రెడ్డి ఎదుట వైద్యవిద్యార్థిని సత్యజ్యోతి

ఇవి కదా కేసీఆర్ అనవాళ్లు: హరీశ్, ఆర్‌ఎస్ ప్రవీణ్ › 10

# విచారణ పేరుతో చిత్రహింసలు

- నా భార్యాపిల్లలను, తల్లిని బండబూతులు తిట్టిండ్రు
- పిల్లలకు డైపర్లు మారుస్తామన్నా అనుమతించలేదు
- హరీశ్‌రావు సార్ పేరు చెప్పాలని ఒత్తిడి తెచ్చిండ్రు
- ఆకలవుతుందని బతిమిలాడినా పట్టించుకోలేదు
- రాత్రికిరాత్రే లైఫ్ లేకుండ చేస్తమని బెదిరించిండ్రు
- డీసీపీ విజయ్‌కుమార్ పచ్చిబూతులు తిట్టిండ్రు
- ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు వంశీకృష్ణ › 5






## ఫార్ములా రేస్‌లో తప్పేంది!

**పీపీపీ విధానం ప్రపంచవ్యాప్తంగా ఆమోదయోగ్యమే**

'చెన్నై ఫార్ములా-4 రేసింగ్' కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

- సర్కారు, ప్రైవేటు సంస్థకు మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీల్లో జోక్యమేంటని హైకోర్టుపై అసహనం
- మద్రాస్ హైకోర్టు ఆదేశాలను పక్కనబెడుతూ తీర్పు › 7

